క్లుప్తంగా

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా.15, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 18, బెండకాయ 45, పచ్చి మిర్చి 40, బజ్జీమిర్చి 28, క్యాప్సికమ్ 45, పచ్చ కాకర 38, పందిరి బీర 45, క్యాబేజీ 11, క్యారెట్ 15, దొండ 35, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 55, గోకరకాయ 45, కీర 13, దోసకాయ 28, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 145 ఆలుగడ్డ 18, చామగడ్డ 55, మొరంగడ్డ 15, కందగడ్డ 35, సొరకాయ 11, పొట్లకాయ 13, అరటికాయ 10, మునగకాయ 4–6, ముల్లంగి 3–5. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సత్కారం



ఆకెళ్ల శివ ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

అడ్డగుట్ట: శ్రీరామనవమిని పురస్కరించుకొని రైల్వే బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా రంగమార్తాండ సినిమా మాటల రచయిత ఆకెళ్ల శివ ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రచయిత ఉన్న శిఖరాలు అధిరోహించాలని, రైల్వేకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగంలో ఆకెళ్ల సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జేవీఎల్. ప్రసాద్, శ్రీనగేష్, శ్రీనివాస్, కామేశ్వరరావు, రవి, సీత, నెమలికంటి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ వితరణ



రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతంలోని గణపతి దేవాలయానికి ఎస్డీరోడ్ కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ గురువారం ఆలయ ఈవో వినోద్‌కు వాటర్ కూలర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు స్వచ్ఛమైన చల్లటి తాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ ద్వారా వాటర్ కూలర్‌ను అందించామన్నారు. డివిజనల్ మేనేజర్ సత్యరమేష్, బ్రాంచ్ మేనేజర్ శ్రవంతి పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించి పరీక్షలు నిర్వహించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్‌పీఎస్సీ రద్దు చేసి చైర్మన్, సభ్యులను తొలగించి కొత్త వారిని నియమించిన తర్వాతే ఉద్యోగాల రాత పరీక్షలు చేపట్టాలని ఓయూ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు బైరు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ, పరీక్షలు రద్దుతో 30 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. అందుకు కారణమైన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని కొనసాగించడం దారుణమని, బోర్డును పూర్తి ప్రక్షాళన చేపట్టిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని లేకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

కాచిగూడ: మద్యానికి బానిసైన ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, హెడ్ కానిస్టేబుల్ చిమ్నానాయక్ సమాచారం మేరకు... ప్రకాశం జిల్లా మొల్లమూడు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన ప్రభుదాసు కుమారుడు మల్లవరపు వెంకట్‌రావు(25) తాపీమేస్త్రీగా పనిచేస్తుంటాడు. గురువారం ఉందానగర్–తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కమనీయం.. రామయ్య కల్యాణం

సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి ఆయా ప్రాంతాల్లోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిశాయి. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ రాములోరి కల్యాణం కమనీయంగా సాగింది. పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాగిన శోభాయాత్రతో ఆయా ప్రాంతాలన్నీ శ్రీరాముడి నామస్మరణతో మార్మోగాయి. – సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



పల్లకీ మోస్తున్న మంత్రి తలసాని



కల్యాణంలో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి





బేగంపేటలో జరిగిన వేడుకలో మర్రి శశిధర్‌రెడ్డి



బొల్లారంలోని హనుమాన్ ఆలయంలో జరిగిన వేడుకలో శ్రీ గణేష్



అన్నానగర్ పంచముఖ హనుమాన్ ఆలయంలో..



జెక్‌కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో మంత్రి తలసాని



వేడుకలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేత వెల్లాల రామ్మోహన్



ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదికపైకి తీసుకువస్తున్న బాలాంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు



చిలకలగూడలో స్వామివారి కల్యాణోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ



హైదర్‌బస్తీ శ్రీరామ భజన సభ ఆధ్వర్యంలో..



కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక



వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి, తలసాని సాయికిరణ్‌యాదవ్



కల్యాణోత్సవంలో పాల్గొన్న కృశాంక్



సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి



సీతాఫల్‌మండి రామలింగేశ్వర దేవాలయంలో..



స్వర్ణోత్సవ కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులు



సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ





అన్నదానంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్



బోయిన్‌పల్లిలో నిర్వహించిన కల్యాణంలో మర్రి రాజశేఖర్ రెడ్డి, జేఎమ్మార్, ముప్పిడి

బిహార్ బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ అధినేతలు సోనియా, రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసి బిహార్ బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్‌పై ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చరణ్ కౌశిక్ ఆధ్వర్యంలో కాలేరు జై.నవీన్, మదర్‌వలీ ఓయూ సీఐ రమేషనాయక్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. విదేశీ మహిళ సోనియాగాంధీకి జన్మించిన రాహుల్‌గాంధీ ఎప్పుడు దేశభక్తుడు కాలేడని అవమానపరిచేల వ్యాఖ్యానించడం దారుణమన్నారు. బాధ్యత గల ఎంపీ హోదాలో ఉండి ఇలాంటి దుర్మార్గమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన సంజయ్ జైస్వాల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతిభా పురస్కారాల ప్రదానం

రసూల్‌పురా: సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టివోలీ గార్డెన్‌లో గురువారం ఉపాధ్యాయ, ఆధ్యాత్మిక, రచనా వ్యాసంగం ప్రముఖులను శ్రీరామ నవమి ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్. చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ విద్యావేత్త రచయిత్రి డా. జి. అమృతలత, ప్రసిద్ధ హిందీ అధ్యాపకులు, పురాణ పండితులు ఆధ్యాత్మికవేత్త డా. తంగిరాల రాజేంద్రప్రసాద్, సుప్రసిద్ధ పౌరాణికురాలు డా. నందివాడ అనంత లక్ష్మి పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జస్టిస్ చక్రవర్తి మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో ప్రముఖులను సన్మానించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా సద్గురు శివానంద మూర్తి ఆదేశాలతో వివిధ రంగాల్లో విశేషంగా కృషి చేస్తూ మార్గదర్శకులుగా ఉన్న మహోన్నత వ్యక్తులను సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎల్‌వి. సుబ్రహ్మణ్యం. మురళికృష్ణ, రాజేశ్వరీ బసవరాజు కందుకూరి ఆనంద్. డా. ప్రభాకర్, సుపథ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.







జస్టిస్ చక్రవర్తి చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటున్న తంగిరాల రాజేంద్రప్రసాద్, అమృతలత, అనంత లక్ష్మి

మిఠాయి దుకాణంలో చోరీ

- మరో షాపులో చోరీకి విఫలయత్నం
- షట్టర్లు ఎత్తి దొంగతనానికి యత్నించిన దుండగులు
- సీసీ కెమెరాల ఫుటేజీల్లో నిందితుల ఆనవాలు!

చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు స్వీటు షాపుల్లో షెట్టర్లను లిఫ్ట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. షాప్‌లో కొంత నగదు ఎత్తుకుపోగా మరో షాప్‌లో బయట అలికిడి వినిపించడంతో ఏమీ తీసుకోకుండా పరారైనట్లు తెలుస్తోంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిక్కడపల్లి మెయిన్ రోడ్‌లో గత ఏడాది రాజీవ్‌రెడ్డి స్వీట్‌షాప్‌ను ఓపెన్ చేశారు. బుధవారం రాత్రి యాజమాని లక్ష్మీనారాయణరెడ్డి షాప్‌ను మూసి వెళ్లిపోయారు. చిక్కడపల్లి సుధా హోటల్ పక్కనున్న బందరు మిఠాయి భండార్‌ను యజమాని ప్రసాద్ మూసేసి వెళ్లిపోతూ సీసీ కెమెరాలు షార్ట్ కాకుండా ఆఫ్ చేసి వెళ్లి పోయారు. గురువారం తెల్లవారుఝామున నాలున్నర గంటల సమయంలో ముగ్గురు సభ్యుల ముఠా ఈ రెండు షాపుల షెట్టర్‌లను లిఫ్ట్ చేశారు. రాజీవ్‌రెడ్డి షాప్‌లో నుంచి ఆరున్నర వేల రూపాయల నగదు ఎత్తుకుపోయారు. ఈ షాప్‌లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పాత నిందితులు ముగ్గురు ఇందులో పాల్గొన్నట్లుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్, డీఐ పి.నరేష్ మాట్లాడుతూ... త్వరలోనే దుండగులను పట్టుకుంటామని తెలిపారు.



తెరిచి ఉన్న షెట్టర్



రాజీవ్ రెడ్డి స్వీట్ షాప్ వద్ద క్లూస్‌టీమ్, పోలీసులు

దాతకు సన్మానం

సనత్‌నగర్: శ్రీనివాస సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో బీకేగూడ పార్కు వద్ద కొనసాగుతున్న మధ్యాహ్న మిత భోజన కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల పాటు దాతగా ముందుకువచ్చిన జెక్‌కాలనీ చెందిన భరత్‌కుమార్‌ను గురువారం సన్మానించారు. మిత భోజన కార్యక్రమానికి అయ్యే ఖర్చు రూ.31,500ను భరత్‌కుమార్ సేవా సమితి ట్రస్టీ పార్థసారథికి అందజేయగా ఈ సందర్భంగా ఆయనను సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామమూర్తి, అరవింద్‌గౌడ్, రాజేందర్, సుజాతమ్మ, రజనీరెడ్డి పాల్గొన్నారు.



భరత్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం